## క్లుప్తంగా

### సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు భరోసా

మల్లాపూర్: పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ అశోక్‌నగర్‌కు చెందిన మహేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఓ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకోగా రూ.28 వేలు మంజూరైన చెక్కును అయనకు ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అందజేశారు.

### ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వెంకటేష్



బండి సంజయ్‌ని కలిసిన దండుగుల వెంకటేష్

అల్వాల్: బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మచ్చబొల్లారం డివిజన్‌కు చెందిన దండుగుల వెంకటేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్ నియామక పత్రాన్ని అందజేశారు. దండుగుల వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. పదవి ఇచ్చిన పార్టీ పెద్దలు బండి సంజయ్, విజయశాంతికి కృతజ్ఞతలు తెలిపారు.

### కపిరేశ్వర్‌కు జీవన సాఫల్య అవార్డు



అవార్డు అందుకుంటున్న కపిరేశ్వర్‌రావు

రామంతాపూర్: సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి, సామాజికవేత్త సత్తిరాజు కపిరేశ్వర్‌కు సామాజిక రంగంలో చేస్తున్న సేవలకు ఉగాది జీవన సాఫల్య అవార్డు లభించింది. ఈ మేరకు బుధవారం విశ్వశ్రీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎస్.గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి బిక్కిరి కృష్ణ ఆయనకు అవార్డు అందజేసి సత్కరించారు.

### నంది అవార్డుకు ఎంపికైన శివకార్తీక శాస్త్రి



కుషాయిగూడ: కుషాయిగూడ శివాంజనేయ స్వామి ఆలయ పురోహితుడు శివకార్తీక శాస్త్రి నంది అవార్డుకు ఎంపికయ్యారు. రెండు దశాబ్దాలుగా పురోహితం, వాస్తు, జ్యోతిష శాస్త్రాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన శాస్త్రి కళానిలయం సాంస్కృతిక సంఘసేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నంది అవార్డుకు ఎంపికయ్యారు. ఈ నెల 26న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డు ప్రదానోత్సవంలో శివకార్తీక శాస్త్రి వైదిక పురోహిత శిరోమణితో పాటుగా నంది అవార్డు అందుకోనున్నట్లు ఆలయ అర్చక బృందం తెలిపింది.

### 'కల్మషం లేని మంత్రి మల్లారెడ్డి' సీడీ ఆవిష్కరణ

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బండకింది ప్రసాద్ ఆధ్వర్యంలో గాయకుడు వెంకటాచారి రచించిన 'కల్మషం లేని మంత్రి మల్లారెడ్డి, కష్టపడి పైకి వచ్చిన కార్మికుడు మంత్రి మల్లారెడ్డి' అనే పాటల సీడీని బుధవారం మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ మేకల కావ్య సమక్షంలో ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు ఆశాకుమారి, మేక లలితయాదవ్, వేణు, కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్ పాషా, నాయకులు మెట్టు వెంకన్న, సాదిక్, కృష్ణగౌడ్, నర్సింహా, చారి, రాహుల్, శ్రీను, అశోక్‌గౌడ్, బాల్‌రెడ్డి, అమర్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

### 'తీన్మార్ మల్లన్న అరెస్టు దారుణం'

సాక్షి, మేడ్చల్ జిల్లా: క్యూ న్యూస్ నిర్వాహకుడు తీన్మార్ మల్లన్న అలియాస్ నవీన్ కుమార్, విలేకరి తెలంగాణ విఠల్‌ను మేడిపల్లి పోలీసులు అరెస్టు చేయడాన్ని మానవ హక్కుల వేదిక రాష్ట్ర నేతలు జీవన్‌కుమార్, భుజంగరావు, డాక్టరు తిరుపతయ్య తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండ్రోజుల కిందట మల్లన్న నిర్వహిస్తున్న క్యూ న్యూస్ యూట్యూబ్ ఛానల్ ఆఫీస్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి కంప్యూటర్లు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి సిబ్బందిపై చేయి చేసుకోవడం దారుణమన్నారు. మల్లన్న ప్రభుత్వాన్ని విమర్శించటంతో పాటు ప్రభుత్వ పాలసీలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నందుకే పోలీసులు కక్ష పూరితంగా, చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి చట్ట వ్యతిరేక చర్యలకు స్వస్తిపలికి భావ ప్రకటన స్వేచ్ఛకు భంగపరిచేలా వ్యవహరించకూడదని వారు పేర్కొన్నారు.



షడ్రుచుల సమ్మేళనం

# ఉగాది పర్వదినం

- భక్తిశ్రద్ధలతో శోభకృత్ నామ సంవత్సర వేడుకలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- పంచాంగ శ్రవణాన్ని వినిపించిన వేద పండితులు

శ్రీశోభకృత్ నామ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని బుధవారం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పండగ వైభవం ఉట్టిపడేలా హిందువులంతా సంప్రదాయ దుస్తులు ధరించి ఇంటి గుమ్మాలను మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. అనంతరం పులుపు, కారం, ఉప్పు, తీపి, చేదు, వగరు వంటి షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, పిండి వంటలు చేసి ఇష్టదేవుళ్లకు నైవేద్యంగా సమర్పించి ఆరగించారు. అనంతరం సమీపంలోని ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. స్నేహితులకు, బంధువులకు శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం వేళలో ఆలయాల వద్ద అర్చకులు చదివిన పంచాంగాన్ని భక్తిశ్రద్ధలతో కూర్చొని విన్నారు.

\- ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం



ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డికి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నేతలు



మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ శ్రీదేవికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నేతలు



గౌతంనగర్‌లో బహుమతులు పంపిణీ చేస్తున్న యల్లంరాజు శ్రీనివాసరావు



హెచ్‌బీకాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు



నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న ఇందిరానగర్ కాలనీవాసులు



మల్లికార్జునగర్ మల్లన్న ఆలయంలో..



ఈసీఐఎల్ చౌరస్తాలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న సోమశేఖర్‌రెడ్డి



చెంగిచర్లలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో కార్పొరేటర్లు



కానాజీగూడ మరకత లక్ష్మీ గణపతి ఆలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమంలో మోత్కూరు సత్యనారాయణ



### సాంస్కృతిక సంబురం

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఉగాది సందర్భంగా జ్యోతిష పండితులు సోమనాథశాస్త్రి పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాశి ఫలాలు, ఆదాయ, వ్యయాలు తదితర అంశాలను అన్ని రాశుల వారికి వినిపించారు. బుధవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రేణుక ప్రభాకర్ శిష్య బృందం నిర్వహించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది.

### ఐక్యతతోనే విశ్వకర్మల అభివృద్ధి



విశ్వకర్మ విజ్ఞాన శ్రీలలిత పంచరత్న పంచాంగాన్ని ఆవిష్కరిస్తూ..

మేడిపల్లి: విశ్వకర్మలు ఐక్యతతో ఉన్నప్పుడే రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించే అవకాశం ఉంటుందని, అందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని మేడ్చల్ జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు అన్నోజు క్రిష్ణచారి అన్నారు. ప్రేరణ బాలల వేదిక కార్యాలయంలో వేధాస్ విశ్వకర్మ ఉద్యోగుల డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా శోభకృత్ నామసంవత్సర విశ్వకర్మ విజ్ఞాన శ్రీలలిత పంచరత్న పంచాంగాన్ని ఆవిష్కరించారు. అనంతరం వేధాస్ సభ్యులు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి ఉన్న విశ్వకర్మ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునే విధంగా ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ముమ్మాడి యాదగిరిచారి, డీవీ చారి, ఆంజనేయులు, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

### బీరప్ప ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా

మల్లాపూర్: మల్లాపూర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీరప్పగుడి నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభకృత్ నామ సంవత్సరం ఉగాది పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం విన్న అనంతరం పచ్చడి సేవించారు. మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పల్లా కిరణ్ కుమార్‌రెడ్డి, సీతాల విజయ్‌కుమార్, సంఘం అధ్యక్షుడు బెల్లం బక్కయ్య, సంఘ స్థాపకుడు గట్టయ్య, హమాలీ యూనియన్ అధ్యక్షుడు చిగుళ్ల శ్రీనివాస్, సీతాల వీరాస్వామి, కంది రాములు, దొడ్డి నర్సింహ, పర్వతాలు, నాగమల్లేష్, నర్సింహ, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డిని సత్కరిస్తున్న కురుమ సంఘం ప్రతినిధులు

### హైదరాబాద్‌ను నిర్మించింది సబ్బండ వర్గాలే..



మాట్లాడుతున్న విశారాధన్ మహారాజ్

రామంతాపూర్: హైదరాబాద్ మహా నగరాన్ని నిర్మించింది సబ్బండ వర్గాల ప్రజలని దళితశక్తి ప్రోగ్రాం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. రాష్ట్రంలో పది వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర నిర్వహిస్తూ బుధవారం ఆయన రామంతాపూర్‌కు చేరుకున్నారు. పాదయాత్రలో భాగంగా డీఎస్పీ జెండాలు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 జిల్లాలు దాటుకొని 8,811 కిలోమీటర్లు, 12 నెలలు నడిచి 31 జిల్లాగా మేడ్చల్ జిల్లాలోకి ప్రవేశించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అగ్రకుల ఆధిపత్యంలో బానిసలుగా బతుకుతున్న ఎస్టీ, ఎస్సీ, బీసీ వర్గాల పాలన రావాలని అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, పాదయాత్ర ఇన్‌చార్జి లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ రాజ్‌కమల్, గణేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

### ధర్మ పరిరక్షణలో అర్చకుల పాత్ర కీలకం



అర్చకులను సన్మానిస్తున్న రవియాదవ్, బీజేపీ నేతలు

మౌలాలి: శ్రీశోభకృత్ ఉగాది నూతన సంవత్సరం పురస్కరించుకొని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లెల రవియాదవ్ ఆధ్వర్యంలో బుధవారం అర్చకులకు ఉగాది కానుకగా వస్త్రాలు, పంచాంగాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ ధర్మాన్ని కాపాడేది అర్చకులేనని, అర్చకత్వాన్ని ప్రవృత్తిగా స్వీకరించి భగవంతునికి సేవలిందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మంగేష్, లక్ష్మణ్‌గౌడ్, కన్నయ్యయాదవ్, ఈగ లావణ్యకృష్ణ, సర్వేష్‌యాదవ్, భాస్కర్, అశోక్ యాదవ్, మణిరత్నం, సాయిరామ్, సురేందర్‌యాదవ్, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ జన్మదిన వేడుకలు

రామంతాపూర్: నెహ్రూనగర్‌లోని బీజేపీ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్లు బండారు శ్రీవాణివెంకటరావు, కక్కిరేని చేతనహరీష్‌తో పాటు బీజేపీ నేతలు జగన్‌యాదవ్, కుమారస్వామి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జన్మదిన శుభాకాంక్షలు

హబ్సిగూడ: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ జన్మదినం సందర్భంగా హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ నాయకులు చింతోజు శ్రీనివాసచారి, సంజయ్ పటేల్, సుమర్‌రావు, రవీందర్‌రెడ్డి, రవి, సోమశేఖర్‌గౌడ్, వెంకన్న, కైలాసపతిగౌడ్, రఘుపతిగౌడ్, ఎల్లాచారి, ప్రవీణ్, శేఖర్, రాఘవరెడ్డి, సురేష్, భాస్కర్, కృష్ణ, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.





ప్రభాకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ చేతన



### ఘనంగా అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ పూజలు



పూజల్లో మాజీ ఎమ్మెల్యే దంపతులు, జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

ఘట్‌కేసర్: ప్రతాపసింగారం గుబ్బరిగుట్ట మైసమ్మ, ఎల్లమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి దంపతులు, సర్పంచ్ శివశంకర్ అమ్మవారికి పూజలు చేశారు. ఇందులో భాగంగా గణపతిపూజ, పుణ్యాహవాచనం, గోపూజ అంకురార్పణం, అఖండ దీపస్థాపనం, అగ్ని ప్రతిష్ఠ మండప సంస్కారం, జలాధివాసం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### ఉత్సాహంగా గ్రాండ్ పేరెంట్స్ డే

పోచారం: పిల్లలు కొత్త విషయాలు తెలుసుకునేందుకు గ్రాండ్ పేరెంట్స్ ఎంతగానో తోడ్పడతారని కౌన్సిలర్ గొంగళ్ల మహేష్ అన్నారు. ఇస్మాయిల్ ఖాన్‌గూడలోని శాంతినికేతన్ పాఠశాలలో జరిగిన గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తాతలు, అమ్మమ్మలు, నానమ్మలతో పిల్లలకు ఉండే అనుబంధం గురించి వివరించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జి.బాలేష్, పాఠశాల డైరెక్టర్ గోపు సునీత, చైర్మన్ గోపు జోజిరెడ్డి, ప్రిన్సిపాల్ సుగంధిని తదితరులు పాల్గొన్నారు.



### ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని నిర్మించండి

ఘట్‌కేసర్: పట్టణంలోని గట్టుమైసమ్మ అమ్మవారి ఆలయం వెళ్లడానికి జాతీయ రహదారిపై ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని తెలంగాణ ఉద్యమకారుడు, కార్మిక విభాగం రాష్ట్ర మాజీ కార్యదర్శి బాబుచారి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయానికి వెళ్లాలంటే రెండు కిలోమీటర్ల దూరం తిరగాల్సి వస్తుందని, ఆలయానికి వెళ్లే సమయంలో బైపాస్ రోడ్డు దాటే క్రమంలో భక్తులకు గతంలో గాయాలయ్యాయన్నారు. అలాగే పట్టణం నుంచి మైసమ్మగుట్ట కాలనీకి వెళ్తుండగా ఇప్పటికే పలువురు మృత్యువాత పడ్డారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు.

### చలివేంద్రం ప్రారంభం

కీసర: నాగారం మున్సిపాలిటీ శ్రీరమాసత్య నారాయణ స్వామి, షిర్డీ సాయిబాబా దేవస్థానం (శ్రీసత్యనారాయణ సేవా సమాజం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 16వ వార్షిక చలివేంద్రంను బుధవారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య, ఆలయ కమిటీ చైర్మన్ అన్నంరాజు శ్రీనివాస్, కౌన్సిలర్లు సుమిత్రసురేష్, ముత్యాలు, సభ్యులు చంద్రశేఖర్, రామచందర్, బిక్షపతి, వాడేపల్లి శ్రీనివాస్, హరగోపాల్, వెంకటేశ్వరరావు, రమేష్, సుధాకర్, రంగారావు, భూపాల్‌రెడ్డి, నాగరాజు, మహేందర్‌రెడ్డి, నగేష్, భద్రునాయక్ పాల్గొన్నారు.

### గోకుల్‌నగర్ కాలనీ నూతన కార్యవర్గం



ప్రమాణ స్వీకారోత్సవంలో కమిటీ సభ్యులు

మల్లాపూర్: మల్లాపూర్ గోకుల్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు బుధవారం ముగ్గురమ్మల ఆలయంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు టి.మల్కయ్య, ప్రధాన కార్యదర్శి శివరాం ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ రాజు, కోశాధికారి శేఖర్‌రావు, ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, భిక్షపతి, సంయుక్త కార్యదర్శులు సునీల్, రాఘవేంద్రర్‌రెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శులు విజయ్, వెంకట్ పాల్గొన్నారు.

### తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన



తెలంగాణ విగ్రహ ఏర్పాటుకు ముగ్గు కార్యక్రమంలో..

మల్లాపూర్: మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠకు బుధవారం స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు పల్లా కిరణ్‌కుమార్‌రెడ్డి, సీహెచ్ మల్లేష్, ఎస్వీ శ్రీనివాస్, గట్టయ్య, గడ్డం రవి, సుధాకర్, సీతాల వీరస్వామి, విజయ్, చిన్న దుర్గయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీరాం సత్యనారయణ పాల్గొన్నారు.

### భారత్ జోడో క్రికెట్ టోర్నమెంట్

అంబర్‌పేట: భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్‌గాంధీ దేశ ప్రజల మనస్సులను గెలుచుకున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. జోడో యాత్రతో దేశ ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలుస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో కాంగ్రెస్ మాజీ ఎంపీ వి.హన్మంతరావు ఆధ్వర్యంలో భారత్‌జోడో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడంతో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టతకు దోహద పడుతుందన్నారు. బుధవారం అంబర్‌పేట జలమండలి క్రికెట్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన భారత్‌జోడో క్రికెట్ టోర్నమెంట్‌కు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడా టోర్నమెంట్‌లు యువతలో ఐక్యత, స్ఫూర్తిని నింపుతాయని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ టోర్నమెంట్‌లో 8 రాష్ట్రాల నుంచి 8 జట్లు పాల్గొంటున్నాయని, రాహుల్‌గాంధీ స్ఫూర్తితో టోర్నమెంట్‌ను ప్రారంభించినట్లు వీహెచ్ తెలిపారు. కాంగ్రెస్ నాయకులు జేఎంహెచ్ హసన్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, జ్ఞానేశ్వర్ గౌడ్, కార్యనిర్వహక కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్, సయ్యద్ సాదిక్ పాషా, అమర్‌జీత్‌కుమార్, ఆది అవినాష్, రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి